# గీచిన చిత్రానికి సహజత్వం రాజా రవివర్మ చిత్రాల్లోనే ఉట్టిపడుతుంది

## బెంగుళూరులో రవివర్మ కళాఖండాల ప్రదర్శన

ప్రఖ్యాత చిత్రకారుడు రవివర్మ గురించి తెలియనివారుండరంటే అతిశయోక్తి లేదు. సహజత్వం ఉట్టిపడేలా ఎన్నో అద్భుతమైన కళాఖండాలకు ఆయన ప్రాణం పోశారు. అప్సరసలను సైతం కవులు రాజారవివర్మ చిత్రాలతో పోలుస్తూ రవివర్మకే అందని ఒకే ఒక అందానివే... అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. రవివర్మ ప్రతి చిత్రం సౌందర్య కళాపోషణకు నిలువెత్తు నిదర్శనం. రాజా రవివర్మ **1906**లో చనిపోయినప్పటికీ ఆయన అద్భుత కళాఖండాలు ప్రజలను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. బెంగుళూరులో తొలిసారిగా రాజారవివర్మ హెరిటేజ్ ఫౌండేషన్ ఆయన కుంచె నుంచి జాలువారిన **131** అద్భుత కళాఖండాలతో ఒక ప్రత్యేక ప్రదర్శన మౌంట్ కార్మెల్ కళాశాల సమీపాన గల నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడ్రన్ ఆర్ట్‌లో ఏర్పాటుచేసింది. ఇంతవరకు ప్రజలు చూడని అరుదైన చిత్రాలను తిలకించే భాగ్యం కల్పించామని రాజారవివర్మ హెరిటేజ్ ఫౌండేషన్ గౌరవ కార్యదర్శి గణేష్ శివస్వామి తెలిపారు. వందేళ్ళు దాటినా రవివర్మ చిత్రాలకు ఆదరణ చెక్కు చెదరలేదనడానికి ప్రదర్శనను తిలకించేందుకు రోజూ వందల సంఖ్యలో విచ్చేసిన కళాభిమానులే తార్కాణం అని చెప్పుకోవచ్చన్నారు. రవివర్మ ప్రతి చిత్రం ఏదో కొత్త లోకంలో విహరిస్తున్న అనుభూతి దక్కుతుందన్నారు.
















ఆంధ్రజ్యోతి, బెంగుళూరు, కృతజ్ఞతలతో